# 1. నైతికత - మానవవిలువలు

1. నీతిశాస్త్ర స్వరూప స్వభావాలు, నిర్వచనం, విస్తృతి గురించి రాయండి.
2. నీతిశాస్త్రమనేది నియమాలను కాకుండా మార్గదర్శక సూత్రాలను తెలిపే విషయం. నీతిశాస్త్ర అధ్యయనం ఎవరినైనా ఉత్తమ వ్యక్తిగా మారుస్తుందని మీరు భావిస్తున్నారా? చర్చించండి.
3. ఈ కింది వాటికి ఒక్కొక్కదానికి 50 పదాలలో జవాబు రాయండి.

   (a) సత్ప్రవర్తన (b) శీలం, ప్రవర్తన (c) అలవాటు (d) మంచి చెడుల మధ్య వ్యత్యాసం

4. సమాజంలో పెద్దలను గౌరవించవలసిన అవసరం గురించి ఒక వ్యాసం రాయండి.

# 2. భారత రాజ్యాంగం నిర్దేశించిన విలువలు

1. రాజ్యాంగం అంటే ఏమిటి? రాజ్యాంగంలో పొందుపరిచిన కొన్ని విలువలను వివరించండి.
2. భారతపౌరులకున్న ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను గురించి వ్యాసం రాయండి.
3. భారత రాజ్యాంగం నిర్దేశించిన కొన్ని ఆదేశిక సూత్రాలను వివరించండి.
4. కింది అంశాలను గురించి 50 పదాలలో సంక్షిప్తంగా తెలపండి.

   (a) భారత జాతీయ చిహ్నం (b) ప్రాథమిక విధుల ఆవశ్యకత

   (c) భారత రాజ్యాంగం ప్రకారం బాలలకున్న ప్రాథమిక హక్కులు (d) భారత రాజ్యాంగ పీఠిక

# 3. వ్యక్తి-సమాజం

1. విద్యార్థులు అభివృద్ధి చేసుకోవలసిన కొన్ని మంచి గుణాలపై ఒక వ్యాసం రాయండి.
2. ప్రస్తుత సమాజంలోని ఏవేని మూడు సామాజిక రుగ్మతలపై ఒక వ్యాసం రాయండి.
3. ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., కార్యకలాపాలపై ఒక వ్యాసం రాయండి.

# 4. జీవన నైపుణ్యాలు

1. జీవన నైపుణ్యాలు అంటే ఏమిటి? లక్ష్యాలు ఏర్పరచుకోవడం, సమస్యా-పరిష్కారం, నిర్ణయాలు చేయడం, సమయ పాలనకు సంబంధించిన వాటి ఉపయోగాలు ఏమిటి? ఈ నైపుణ్యాలను ఏ విధంగా పెంపొందించుకోవచ్చు?
2. ఆత్మ-ఔన్నత్యాన్ని, ఆత్మ-విశ్వాసాన్ని ఏ విధంగా పెంపొందించుకోవచ్చు? ఒత్తిడి నియంత్రణ ప్రాముఖ్యతను చర్చించండి.

3. ఆత్మహత్య ధోరణికి సంబంధించిన చిహ్నాలు, కారణాలు ఏమిటి? ఏ విధంగా సానుకూల చింతన, వికాసం ఆత్మహత్య ధోరణుల నివారణలో తోడ్పడతాయి?

4. ఈ కింది వాటిపై 50 పదాలలో లఘు జవాబులు రాయండి.

ఎ) సమవయస్కుల ఒత్తిడి        బి) సమిష్ఠి కృషి

సి) వైయక్తిక సంబంధాలు        డి) జీవన నైపుణ్యాలు

4. భారత స్కౌట్స్ & గైడ్స్, జాతీయ హరిత దళాల సూత్రాలపై కార్యకలాపాలపై ఒక వ్యాసం రాయండి.

# 5.పర్యావరణ అంశాలు

1. భూమి, చెట్లు గాలి, నీరు, జంతువుల ప్రాముఖ్యతను చర్చించి, వాటిని ఎందుకు గౌరవించాలో తెలపండి
2. సహజ వనరుల తరుగుదలకు కారణమైన అనైతిక చర్యలను వర్ణించండి
3. మృత్తికా క్షయాన్ని, అడవుల నరికివేతను నివారించుటకు చేపట్టవలసిన చర్యలను వివరించండి
4. క్రింది వాటికి 50 పదాలకు మించకుండా సంక్షిప్త సమాధానాలను ఇవ్వండి

   a) కాలుష్యం

   b) నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం

   c) పురుగు మందులు – ప్రత్యామ్నాయాలు

   d) పర్యావరణ సమూహాలు *(Eco-clubs)*

# 6. మతం, సాంస్కృతిక విలువలు

1. హిందూ లేదా ఇస్లాంమత సిద్ధాంతాలు, నైతిక విలువలపై ఒక వ్యాసం రాయండి.
2. బౌద్ధమతం లేదా జైనమతంలోని ముఖ్యమైన బోధలు, విలువలు రాయండి.
3. క్రిష్టియానిటి లేదా సిక్కుమతంలోని ముఖ్యబోధలు, విలువలు రాయండి.
4. మతసహనం అవసరాన్ని చర్చించండి. నీవు మెచ్చిన మతం ముఖ్య భావనలను రాయండి.

# 7. వృత్తిపరమైన నైతికత

1. ఉపాధ్యాయులు, డాక్టర్లు పాటించవలసిన కొన్ని నైతిక నియమాలను పేర్కొనండి.
2. రాజకీయవేత్తలు, పోలీసులు అవలంబించవలసిన నైతిక పద్ధతులు ఏవి ?
3. న్యాయవాదులు, పౌర ఉద్యోగస్తులు అత్యున్నతమైన నైతిక ప్రమాణాలను పాటించాలి అన్న విషయాన్ని మీరు సమర్థిస్తారా ?

4. వ్యాపారస్థులు, వ్యాపార సంస్థల నిర్వహణ నైతికత పై ఓ వ్యాసం రాయండి.

5. అన్ని వృత్తి ఉద్యోగస్తులు, ప్రజలందరూ సాధారణంగా పాటించవలసిన నైతిక పద్ధతుల గురించి ఓ వ్యాసం రాయండి.

# 8. ఆరోగ్యం - పోషకాలు

1. కౌమారదశలో మంచి ఆరోగ్యానికి అవసరమయ్యే కొన్ని ముఖ్యమైన పోషకాల గురించి, అవి లభ్యమయ్యే వనరులు, అవి లోపించిన ఏర్పడే ప్రభావాల గురించి లఘువ్యాసం రాయండి.

లేదా

మంచి ఆహారపు అలవాట్లకు కౌమారులు తప్పనిసరిగా అనుసరించవలసిన 15 మార్గదర్శకాలను తెలపండి.

2. సంక్రమణ వ్యాధుల వ్యాపనం, నివారణ గురించి లఘువ్యాసం రాయండి.
3. కౌమారులలో ప్రమాద పరిస్థితులకు కారణాలను, అటువంటి ప్రవర్తనను ఏవిధంగా కనిపెట్టాలో తెలపండి.
4. మాదక ద్రవ్యాల వాడకం ద్వారా కలిగే ప్రభావాలను, ఏవిధంగా మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించాలో చర్చించండి.

# 9. సాంకేతిక, సామాజిక మాధ్యమాలలో నైతిక విలువలు

1. అంతర్జాలం యొక్క ప్రయోజనాలు, లోటుపాట్లను చర్చించండి.
2. యుక్త వయస్కులు, అంతర్జాలం ఉపయోగించడంలో నైతిక విలువలు, మార్గదర్శక సూత్రాల గురించి పేర్కొనండి ?
3. మీ స్నేహితుడు కొత్త చరవాణి తీసుకువచ్చి దానిని ఉపయోగించడానికి మీ సలహాలు, సూచనలు అడిగినప్పుడు మీరు ఇచ్చిన మార్గదర్శకత్వం ఏమిటి ?
4. అంతర్జాలాన్ని ఉపయోగిస్తున్న వారివల్ల మన వ్యక్తిగత విషయాల గోప్యతకు, వ్యక్తిగత భద్రతకు కలిగే నష్టాన్ని వివరించండి. సైబర్ నేరాల బారిన పడకుండా మీరు తీసుకొనే జాగ్రత్తలు ఏమిటి ?

# 10. నైతికత, విలువలు, చింతన

1. నీతిశాస్త్రం ఆవశ్యకతను, విలువలను ఎలా అందించగలమో చర్చించండి.
2. ప్రతిస్పందన ఆలోచన యొక్క వివిధ అంశాలకు సంబంధించిన వ్యాసం రాయండి.
3. విమర్శనాత్మక ఆలోచనలకు, సృజనాత్మక ఆలోచనకు భేదాలను తెలపండి.
4. మీ నీతిశాస్త్ర పాఠ్యపుస్తకంలో మీకు ఏఏ అంశాలు ఆసక్తిగాను, ఉపయోగకరంగాను అనిపించాయి ? క్లుప్తంగా చర్చించండి.

# మాదిరి ప్రశ్నాపత్రం

**సమయం : 3 గం॥లు** **గరిష్ట గణనలు : 60**

**ప్రతి విభాగం నుంచి ఒక్కొక్క ప్రశ్న చొప్పున, నాలుగు ప్రశ్నలకు 150 నుంచి 250 పదాలతో సమాధానాలు రాయండి**

**4 × 15 = 60**

## విభాగం - A

(అధ్యాయాలు 1, 3, 10)

1. నైతికత స్వభావం, నిర్వచనం, పరిధులను పేర్కొనండి.
2. ప్రస్తుత సమాజంలోఉన్న ఏవైనా మూడు దురాచారాల మీద వ్యాసం రాయండి.
3. విమర్శనాత్మక చింతన, సృజనాత్మక చింతనలను పోల్చి చూపండి.

## విభాగం - B

(అధ్యాయాలు 2, 4, 9)

1. భారతీయ పౌరుల ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధుల గురించి వ్యాసం రాయండి.
2. ఆత్మహత్యకు గల లక్షణాలు, కారణాలు కొన్నింటిని పేర్కొనండి. ఆత్మహత్య లక్షణాలను నిరోధించడానికి సానుకూల చింతన, స్వీయప్రతిపాదన నైపుణ్యాలు ఎలా తోడ్పడతాయి?
3. అంతర్జాలం వాడకంలో మనకు తెలియకుండానే వ్యక్తిగత రక్షణ ఏవిధంగా త్యజించబడుతున్నాయి? సైబర్ నేరాలకు బలికాకుండా మనం ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలి?

## విభాగం - C

(అధ్యాయాలు 5, 7)

1. సహజ వనరులు అంతరించిపోవడానికి దారితీసిన కొన్ని అనైతిక అలవాట్లను వివరించండి.
2. అన్ని వృత్తులలోని ప్రజలు పాటించవలసిన నైతికతలపై వ్యాసం రాయండి.

## విభాగం - D

(అధ్యాయాలు 6, 8)

1. మతసామరస్యం అవసరం వివరించండి. నీవు గౌరవించే మతంలోని ముఖ్యమైన అంశాలు పేర్కొనండి.
2. పదార్థ దుర్వినియోగం ప్రభావం వివరించండి. పదార్థ వినియోగం ఏ విధంగా నిరోధించవచ్చు?